డిల్లీలో సిఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : అంతర్జాతీయ స్థాయిలో ఢిల్లీలోని భారత్ మండపంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 లో పాల్గొనేందుకు ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీ లోని ఇందిరా గాంధీ విమానాశ్రయానికి చేరుకున్న సీఎం కు ఎంపీ ఆహ్వానం పలికారు.ఇ×, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో ఏపీకి పెట్టుబడులు, సంస్థలు సాధించేలా సీఎం చంద్రబాబు పర్యటన సాగనుంది. రాష్ట్రంలోని 10 లక్షల మంది యువతకు నైపుణ్యాలు కల్పించేలా ప్రతిష్టాత్మక ఐటీ సంస్థ ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం చేసుకోనుంది. ఏపీలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీ తోనూ రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ చేసుకోనుంది. ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రం ఏర్పాటు కోసం యూనిసీఫ్ సంస్థతోనూ ఒప్పందం జరుగనుంది. ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై ప్రకటన, అనంతరం క్వాంటెలా ఇంక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ శ్రీధర్ గాంధీతోనూ సమావేశం, వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహించే రౌండ్ టేబుల్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఏఐ సమ్మిట్ వేదిక వద్దే యునైటెడ్ కింగ్ డమ్ కు చెందిన ప్రతినిధి బృందంతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. అనంతరం అరామ్కో ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ రెహమాన్ అయితుకైర్, అడోబ్ సీఈఓ శాంతనూ నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలే తో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశం కానున్నారు.

విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

పాఠశాల తనిఖీ చేసిన డైట్ లెక్చరర్

విశాలాంధ్ర -కలువాయి : జిల్లాలోని పల్లిపాడు ఉపాధ్యాయ శిక్షణ సంస్థ (డైట్) సీనియర్ లెక్చరర్ ఎస్ ఎన్ ఖజా రసూల్ కలువాయి మండలంలోని ఎంపీపీఎస్ కలువాయి (మెయిన్) పాఠశాలను శుక్రవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా తరగతి వారీగా పరిశీలించరు . అన్ని తరగతులోని విద్యార్థుల సామర్థ్యాలు చాలా చక్కగా ఉన్నాయని ఇలా కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణమ్మ , రాజశేఖర్ మరియు ఉపాధ్యాయులను అభినందించారు. అదేవిధంగా సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులకోసం ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. అనంతరం.. పాఠశాలలో నిర్వహిస్తున్న ఎఫ్ ఎల్ ఎన్ , టి ఎ ఆర్ ఎల్ , జాదుపితారా, వాటి నిర్వహణ అమలవుతున్న తీరు పరిశీలించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు సలహాలు అందించి వెనుకబడిన విద్యార్థులకు టిఎల్ఎం మరియు ప్రత్యేక శిక్షణ అందించి ఆ విద్యార్థులను అన్ని సామర్థ్యాలలోను ప్రగతి సాధించే విధంగా కృషి చేయాలి అని తెలియజేశారు. పాఠశాల వివిధ రికార్డులను మరియు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ను పరిశీలించి సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి, బాలమ్మ మరియు సిఆర్ఎంటి కె.మహేష్ పాల్గొన్నారు.

మా ఉపాధి దెబ్బతీయెద్దు : గ్రామస్తుల ఆవేదన

విశాలాంధ్ర- తోటపల్లి గూడూరు: తోటపల్లి గూడూరు మండలంలోని వెంకన్నపాలెంలో మాస్ హేచరీ పై వస్తున్న వదంతలను గ్రామస్తులు కొట్టి పడేస్తూ, మా ఉపాధిని దెబ్బతీయద్దని తెలిపారు. గ్రామస్తులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత 33 సంవత్సరాల నుంచి వెంకన్నపాలెం గ్రామానికి ఉపాధి, అభివృద్ధి ఇవ్వడంలో ప్రత్యేక మద్దతు ఉందని తెలిపారు.కొందరి గిట్టని వ్యక్తుల మాటలకు మోసపోవద్దని మీడియా ముఖంగా ఆవేదన వ్యక్తం చేశారు మాస్ కంపెనీ తో పాటు గ్రామస్తుల అభివృద్ధి నిరంతరం జరుగుతూ ఉంటుందని తెలిపారు. అనవసర మాటలతో మాలోని ఐక్యతని చెడగొట్టొద్దని స్పష్టం చేశారు. అన్ని పార్టీల స్థానిక నేతలు పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

రోబోటిక్స్ పోటీల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు రోబోటిక్స్ పోటీల్లో జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటిచెప్పారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థులు తమిళనాడులోని ఈరోడ్లో ఉన్న కొంగు ఇంజనీరింగ్ కాలేజ్ లో నిర్వహించిన రోబోటిక్స్ క్లబ్ పోటీల్లో పాల్గొని విశేష ప్రతిభ కనబర్చారు.రోబోటిక్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోబో రేస్ , రోబో సుమో పోటీల్లో గూడూరు నారాయణ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ప్రథమ బహుమతి 5,000 నగదు బహుమతిని ద్వితీయ బహుమతి 1,500 నగదు బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విశ్వక్ సేన రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, రోబోటిక్స్ రంగాలలో విద్యార్థులు ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులను ఇలాంటి మరెన్నో పోటీలలో పాల్గొని విజేతలుగా నిలవాలని అభినందించారు.మేనేజ్మెంట్ సెక్రటరీ వై. వినయ్ కుమార్, డైరెక్టర్ డా. బి. దత్తాత్రేయ శర్మ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. పి. వెంకటేశ్వర రావు ఏఓ కొండారెడ్డి మరియు అధ్యాపకులు విజేత విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఈ విజయంతో కళాశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఘనంగా సరస్వతీదేవి పూజ

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యాదేవి సరస్వతీదేవి పూజను భక్తిశ్రద్ధలతో, వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. పుష్పాలతో అలంకరించిన అమ్మవారి చిత్రపటాలు ముందు విద్యార్థులు, అధ్యాపకులు భక్తిపూర్వకంగా నమస్కరించి విద్యాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మండప ప్రాంగణం భక్తిరసంతో నిండిపోయింది. పూజా కార్యక్రమం అనంతరం విద్యార్థులకు మార్చి 2026లో జరిగే ఇంటర్మీడియట్ పరీక్షల హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డిస్ట్రిక్ యూత్ ఆఫీసర్ మహీంధర్ రెడ్డి, ప్రభుత్వ టీచర్ నౌరాజ్, కళాశాల కరస్పాండెంట్ ఎం. సుధాకర్ రెడ్డి, జీ.ఎన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుబ్బారావు, అకడమిక్ డీన్ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తనతో క్రమశిక్షణగా చదివి ఈ నెల 23 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ బోర్డు పబ్లిక్ పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాయాలని సూచించారు. గత ఏడాది లాగే స్టేట్ మార్కులు 467,466 పైగా సాధించాలని, అత్యధిక మార్కులు సాధించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు రాచపూటి.ధనుంజయ రావు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కావలి పాతూరు శివాలయంలో ఘనంగా తెప్పోత్సవం

స్వామివారి దర్శించుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర -కావలి: నెల్లూరు జిల్లా, కావలి పట్టణంలోని పాతూరు శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన తెప్పోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.భక్తుల జయజయ ధ్వానాల మధ్య స్వామివారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన తెప్పపై తీర్థంలో విహరింపజేసి పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, భారీ సంఖ్యలో భక్తులు హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాతూరు శివాలయం ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందిందని, ఇలాంటి ఉత్సవాలు భక్తులలో భక్తి భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కావలి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐశ్వర్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఆలయ అర్చకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు ఈ తెప్పోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయడం సీఎం లక్ష్యం

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే నవసమాజ నిర్మాణం సాధ్యం అవుతుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. బుచ్చిరెడ్డి పాలెం పట్టణంలో మెప్మా ఆర్థిక సహాయంతో స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శారీ రోలింగ్ సెంటర్ ను ఆమె ప్రారంభించారు. ?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుడ్వాక్రా సంఘాలకు శ్రీకారం 25 ఏళ్లు పూర్తికావస్తుండటం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డ్వాక్రా సంఘాల విజయాలను పురస్కరించుకొని సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకోబోతున్నామని ఆమె వెల్లడించారు. నాడు చంద్రబాబు నాయుడువేసిన డ్వాక్రా సంఘాల పునాది నేడు మహిళల ఆత్మగౌరవానికి, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఒకప్పుడు కేవలం ఇంటికే పరిమితమైన మహిళలు పొదుపు సంఘాలలో సభ్యులై నేడు స్వయం ఉపాధి రంగాల్లో రాణించడం మహిళా సాధికారతకు నిదర్శనం అన్నారు. ప్రతి ఇంటి నుండి ఒక మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. పొదుపు మహిళల ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డి పాలెంలో ప్రారంభించిన ఈ శారీ రోలింగ్ సెంటర్ దినదినాభివృద్ధి చెంది మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆదర్శం కావాలన్నారు. మెప్మా ద్వారా పొదుపు సంఘాలకు ఆర్థిక సహాయం అందించి వారు సొంతంగా వ్యాపారాలు చేసుకునేలా ప్రభుత్వం నిరంతరం ప్రోత్సహిస్తుందని హామీ ఇచ్చారు. మార్చి 8 నుంచి డ్వాక్రా మహిళల కోసం ప్రత్యేక రుణ పథకాలను ప్రభుత్వం అమలు చేయబోతోందని ప్రశాంతి రెడ్డి గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు శివకుమార్ రెడ్డి, పటాన్ నస్రీన్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎంవీ శేషయ్య, నగర అధ్యక్షులు శ్రీనివాసులు, జొన్నవాడ ఆలయ మాజీ చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు, బుచ్చిరెడ్డి పాలెం పట్టణ కౌన్సిలర్లు మరియు తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

సంపద పంపిణీతో సామాజిక న్యాయం సాధిద్దాం

అరిగెల సాయి సిపిఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన సామాజిక సాంఘిక న్యాయం స్వేచ్ఛ సమానత్వమునకు నేటి పాలకులు పక్కకు నెట్టి పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా అవలంబిస్తున్న విధానాల వల్ల భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నదని సిపిఐజిల్లా కార్యదర్శి అరిగెల సాయి అన్నారు. శుక్రవారం నెల్లూరులోని రామకోటయ్య భవన్ లో సామాజిక న్యాయ దినోత్సవ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా ప్రజాస్వామ్యాన్ని కాలరాశి కార్పొరేట్ శక్తులకు అండగా ఉంటూ సామాన్య ప్రజల జీవన విధానాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని దీనిని ఎదుర్కోవాల్సిన బాధ్యత మన పైన ఉన్నది అని ఆయన అన్నారు. జాతీయ సంక్షేమ విధిగా ప్రకటించి అందరికీ సామాజిక న్యాయం ఆర్థిక న్యాయం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందని అరిగెల సాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి వి రామరాజు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పఠాన్ జిల్లానికాన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లీల మోహన్, సిపిఐ నెల్లూరు రూరల్ మండల సిపిఐ సహకార దర్శి ఆదినారాయణ, మహిళ సంఘం నాయకురాలు సోఫియా, జ్యోతి, సిపిఐ నగర నాయకులు హరయ్య, ప్రత్యూష, రేవంత్, జిల్లా కవులు రైతు సంఘం కార్యదర్శి రాజగోపాల్ లతోపాటు నగరానికి చెందిన పరుగులు ప్రజాసంఘాల నాయకులు సిపిఐ కార్యకర్తలు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

డిమాండ్లను పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్ష

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల ఐక్యవేదిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ వద్ద గల జిల్లా సహకార బ్యాంకు వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏఐటియుసి నాయకులు దామ అంకయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ నిలుపుమేరకు ఉద్యోగులు చేస్తున్న ఈ సభకు భారత కమ్యూనిస్టు పార్టీ ఏఐటియుసి సమ్మె సంపూర్ణమైన మద్దతు ఇస్తుందని మీరు చేసే పోరాటానికి పూర్తి అడ్డదండలు అందిస్తామని అన్నారు అలాగే ఈరోజు రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ చేస్తున్న నిర్లక్ష్య వైఖరిని అంకయ్య తీవ్రంగా ఖండించారు గతంలో ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర మంత్రులకు విన్నవించుకోగా వారు వాటిని గ్రీవెన్స్ ద్వారా పరిష్కరించాలని రిజిస్టర్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ అధికారికి ఎండార్స్ చేసి పంపగా దానిపైన ఈరోజు వరకు కూడా ఈ ఎటువంటి చర్చలు జరపకుండా ఉద్యోగులను ప్రతినిత్యం ఇబ్బందులు పెడుతున్నారని అటువంటి అధికారుల పైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ఉద్యోగుల యొక్క న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అంకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రామానాయుడుమాట్లాడుతూ దీర్ఘకాలికంగా అనేక సమస్యలు ఉన్నాయని గతరెండు నెలలుగా పలు నిరసనలద్వారా ప్రభుత్వానికి తెలియజేశామని ఆయన పట్టించుకోలేదని అన్నారు. జీవో నెంబర్ 36 ను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే సహకార సంఘ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ఉద్యోగులకు ఐదు లక్షల తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించాలని ఇలా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ఈనెల 24వ తేదీలోపు ప్రభుత్వం పరిష్కరించకపోతే 25వ తేదీ నుండి విజయవాడలో ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజయ్య అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి కోశాధికారి మల్లికార్జునరావు శ్రీనివాసులు రెడ్డి ఖాజా మస్తాన్ సుబ్బారావు శ్రీనివాసులు తదితరులతోపాటు సంఘం సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతు పొట్ట కొట్టడం అన్యాయం

ఆధిపత్య పోరులో రైతులు బలి కావాల్సిందేనా?

విశాలాంధ్ర -తోటపల్లి గూడూరు: తోటపల్లి గూడూరు మండలంలో కోడూరు పంచాయతీలో ఆది పత్య పోరులో రైతులు పొట్ట కొట్టడం దారుణమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతుల మాట్లాడుతూ పారు దల కాలువ కింద సుమారు 150 ఎకరాల భూమి సాగులో ఉందని తెలిపారు. 50 సంవత్సరాల నుంచి తంబల ద్వారా నీటి సరఫరా కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుతం పంటలు కోత దశలో ఉన్న సమయంలో తొలగించడం బాధాకరమని అన్నారు. ఇద్దరు వ్యక్తుల రాజకీయ ఆధిపత్య పోరులో రైతులు బలి కావడం సరికాదని అన్నారు. రాత్రికి రాత్రి దౌర్జన్యంగా తంబలు తొలగించడం అన్యాయమని రైతులు ఆక్రోషం వెలిబుచ్చారు. ఈ విషయం గతంలో ఇరిగేషన్ అధికారులు కూడా వచ్చి పరిశీలించారని తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి తంబలను పునరుద్ధరించి రైతుల పంటలను కాపాడాలని తెలిపారు. న్యాయం చేయాలని ప్రస్తుత ప్రభుత్వాన్ని వేడుకుంటున్నట్లు తెలిపారు.

ఆర్టీసీ స్థలాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం తగదు



విశాలాంధ్ర- గూడూరు: ఎస్. డబ్ల్యూ.ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, పినాకిల్ ప్రైవేట్ కంపెనీకి విద్యుత్ బస్సుల పేరిట ఆర్టీసీ స్థలాలను కట్ట బెట్టడాని వ్యతిరేకిస్తూ గూడూరు డిపో వద్ద ఎస్. డబ్ల్యూ.ఎఫ్ డిపో కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్ర మం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కే శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రైవేటు విద్యుత్ బస్సుల వల్ల జరిగే నష్టాలను గురించి వివరించారు.ఈ ధర్నాలో డిపో అధ్యక్ష కార్యదర్శులు సహాయ కార్యదర్శి, ప్రచార కార్యదర్శి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మా భూమిని లాక్కుని మా కడుపు కొట్టొద్దు

రామార్పాడు గ్రామ రైతు కుటుంబం కన్నీటి పర్యంతం.

విశాలాంధ్ర -కావలి: రెక్కాడితే కానీ డొక్కాడని మా బ్రతుకులపై జలదంకి మండలం రామార్పాడు గ్రామ సర్పంచ్ భర్త ఉన్నం రవీంద్ర బాబు ఆధ్వర్యంలో మా పొలంలో ఉన్న జామాయిల్ మొక్కలను జెసిబితో తొలగించి మా భూమిని లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని అడిగితే దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరిస్తున్నారని జలదంకి మండల రామార్పాడు గ్రామానికి చెందిన రైతు మారినేని వెంకటేశ్వర్లు, వరలక్ష్మి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. శుక్రవారం కావలి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ గత ముప్పై ఏళ్లుగా అదే గ్రామంలో ఉంటున్నామని మాకు సెంటు భూమి లేదని, ఉండటానికి ఇల్లు కూడా లేదని. రెక్కాడితే గాని డొక్కాడని మా బతుకులకు ఆ 50 సెంట్ల భూమే ఆధారం అన్నారు . అయితే మా భూమిలో ఆశగా వేసుకున్న జామాయిల్ మొక్కలను మా గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త అయిన ఉన్నం రవీంద్ర బాబు ఆధ్వర్యంలో కడియాల వినోద్ కుమార్, ఉమామహేశ్వరరావు, మాదాల మురళీకృష్ణ, కడియాల కిరణ్ కుమార్ లు జేసీబీ లతో తొక్కించి నాశనం చేశారన్నారు. ఈ విషయం తెలిసి వారిని ప్రశ్నిస్తే మీకు దిక్కున చోట చెప్పుకోండి అవసరమైతే మిమ్మల్ని కూడా ఈ గ్రామం నుంచి తరిమేస్తామని బెదిరించారన్నారు. గ్రామంలో ఈ 50 సెంట్ల భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని గ్రామంలో మాకు ఎటువంటి ఆస్తి పాస్తులు కూడా లేవని తెలిపారు. మాకు ఎవరూ లేరనే తలంపుతో వారు మమ్మల్ని బెదిరిస్తూ మాకు ఉన్న ఆ 50 సెంట్లు భూమిని బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. అలానే మాకు వారి నుంచి ప్రాణహాని కూడా ఉందని కన్నీరు మునియ్యారు. పేదలమైన తమపై జరుగుతున్న ఈ అన్యాయంపై ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు.

జేవీవీ ఆధ్వర్యంలో వకృత్వపు పోటీలు

విశాలాంధ్ర -మర్రిపాడు: మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం వక్త పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో చిలకపాడు, మర్రిపాడు, పొంగూరు, కస్తూరిబా గాంధీ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా మొదటి బహుమతిని చిలకపాడు ఉన్నత పాఠశాలకు చెందిన సురేంద్ర రాణించాడు. అలాగే ద్వితీయ బహుమతిని అదే చిలకపాడు పాఠశాలకు చెందిన హర్షవర్ధన్, తృతీయ బహుమతిని మర్రిపాడు ఉన్నత పాఠశాలకు చెందిన లాస్య సాధించింది. వీరికి ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బసిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కొక్కంటి పోలయ్య, మర్రిపాడు మండల అధ్యక్షులు ఎమ్ వి సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు కుంభగిరి వేణుగోపాల్, సీతారాంపురం మండల అధ్యక్షులు తమ్మిశెట్టి శ్రీనివాసులు బహుమతులను అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ మెమొంటోలను అందజేయడం జరిగింది. విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికి తీసేందుకే జనవిజ్ఞాన వేదిక ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని జే వి వి సభ్యులు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన ముగ్గురు విజేతలు జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

రైతు విశిష్టత గుర్తింపు కార్డు నమోదు

విశాలాంధ్ర- పొదలకూరు: పొదలకూరు మండల పరిధిలోని అయ్యగారిపల్లి, తాటిపర్తి గ్రామాలలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్ రైతు విశిష్ట గుర్తింపు కార్డు నమోదు స్పెషల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూమి కల్గిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు నమోదు చేసుకోవాలన్నారు.భవిష్యత్ లో వ్యవసాయ శాఖ సంబంధించిన అన్నదాత సుఖీభవా ,ప్రధానమంత్రి కిసాన్ ,విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ మరియు బ్యాంక్ లోన్లు రైతు విశిష్ట గుర్తింపు ఉన్న రైతులకు మాత్రమే అన్ని వ్యవసాయ శాఖ పథకాలకు అర్హులన్నారు.. అందరూ రైతులు ఈ నెల 25వ తేదీ లోపు మీ వ్యవసాయ భూమి పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి త్వరగా నమోదు చేసుకోవాలిని రైతులకు వ్యవసాయ అధికారి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజ మోహన్ రెడ్డి ,వీఎఎలు గోవర్దన్,శివారెడ్డి, ఇంద్రజ, ప్రతాప్, అనిల్,అయ్యగారిపాలెం సర్పంచ్ ,కండే వసంతమ్మ, కండే. నరసయ్య రైతు తదితరులు పాల్గొన్నారు.

గూడూరును జిల్లా చేసే వరకు పోరాటం



విశాలాంధ్ర-గూడూరు : గూడూరును జిల్లా చేయాలని గత 77 రోజులుగా గాంధీ బొమ్మ సెంటర్ లో ఏర్పాటు చేసిన శిబిరం వద్దకు గూడూరు ప్రజలు తండోపతండాలుగా వచ్చి సంఘీభావం తెలిపారు. మన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడక ముందు మన శ్రీ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాక అన్ని వర్గాల ప్రజలు కూడా ముందుకొచ్చి తమ మద్దతు తెలిపారు .వీళ్లంతా కలిసికట్టుగా ముందుకొచ్చి మద్దతు తెలియజేయడం మూలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది .మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే అసెంబ్లీ లో మా గూడూరు ను జిల్లా చేయండి. మన గూడూరు జిల్లా కావాలి అని పేర్కొన్నారు. .భారత్ వికాస్ పరిషత్ సౌతిం డియా వైస్ ప్రెసిడెంట్ కంకణాల పెంచల్ నాయుడు, యారం వెంకట సుబ్బయ్య, మంజులమ్మ,ఉప్పు రాము, కనకలూరు శేఖర్,చిరంజీవి, ఎల్లసిరి సుబ్బారెడ్డి,అళగర్, పాల్గొన్నారు.

ఆక్రమించాల్సిన అవశ్యకత మాకు లేదు

మాస్ హేచరీ యజమాన్యం వెల్లడి

విశాలాంధ్ర -తోటపల్లి గూడూరు: తోటపల్లి గూడూరు మండలంలోని వెంకన్నపాలెం మాస్ హేచరీ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్ హేచరీ యాజమాన్యం మాట్లాడుతూ ఆక్రమించాల్సిన అగత్యం మాస్ హేచరీ కు లేదని అన్నారు. రోడ్డుకు ఇరువైపుల మా కంపెనీ పొలాలు ఉన్నాయని తెలిపారు. రోడ్డు పొలం మధ్యలో కొంత భాగం కాలవ పోరంబోకు ఉందని స్పష్టం చేశారు. 60 సెంట్లు స్థలాన్ని లీజు రూపంలో ఉపయోగించుకొనుటకు పంచాయతీకి ప్రపోజల్ పెట్టామని తెలిపారు .త్వరలోనే దానికి సంబంధించిన అనుమతి లభిస్తుందని తెలిపారు. ఇది తెలిసిన మా ప్రత్యర్థులు తొందరపడి మాట్లాడారని అన్నారు. గత 33 సంవత్సరాల నుంచి వెంకన్నపాలెం గ్రామస్తులకు ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు .నేడు ఎక్కువ స్థాయిలో పని కల్పించే సందర్భంలో వర్కర్స్ కు తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేశామన్నారు. దీనిని పెద్దపెద్ద మాటలతో మాపై అధికారులకు ఫిర్యాదు చేయడం బాధాకరమని అన్నారు. మా కంపెనీ నీతి నిజాయితీలపై పనిచేస్తుందని అన్నారు. దానికి నిరూపనే గ్రామస్తుల యొక్క మద్దతు అని తెలిపారు. గ్రామస్తులకు పంచాయతీకి ఆర్థిక లబ్ది తప్ప వేరే పై ఎటువంటి చెడు జరగదని స్పష్టం చేశారు. పక్కన ఉన్న గిరిజన గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధిలో మా వంతు సహాయం చేస్తున్నామని తెలిపారు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాఘరు సుధీర్ రెడ్డి స్థానిక నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటిపన్ను వసూళ్లపై అధికారుల ప్రచారం

విశాలాంధ్ర:- రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ గ్రామ పంచాయతీలో ఒక కోటి 20 లక్షలు బకాయిలు పేరుకుపోవడంతో శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశాలమేరకు రాపూరు మండలంలో ఇంటి పన్ను వసూలు పై డివిజనల్ పంచాయతీ అధికారి డాక్టర్ పుట్ల రమణయ్య క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది.

ఘనంగా నేదురుమల్లి 91వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -కోట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేదురుమల్లి జనార్దన్ రెడ్డి 91వ జయంతి వేడుకలు కోటమండలం విద్యానగర్ నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళాశాల లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరము ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో పలువురు దాతలతో పాటు నేదురుమల్లి తనయులు రామ్ కుమార్ రెడ్డి,గౌతమ్ రెడ్డి రక్తదానం చేశారు.అనంతరం విలేకరుల సమావేశంలో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి 91వ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు, నాయకులు,కార్యకర్తలు, ఎన్.బి.కె.ఆర్ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బందికి, జనార్దన్ రెడ్డి అభిమానుల అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు కొడవలూరు ధనంజయ రెడ్డి దేవా రెడ్డి నాగూర్ రెడ్డి,వేమారెడ్డి షనీల్ రెడ్డి,నేదురుమల్లి.హరిష్ చంద్ర రెడ్డి, శశి రెడ్డి,భక్తవత్సల రెడ్డి, ఎన్.బి.కె.ఆర్ విద్యాసంస్థల విద్యార్థిని,విద్యార్థులు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,నేదురుమల్లి అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

తిరుమతి పార్లమెంట్ టిడిపి జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి

విశాలాంధ్ర -గూడూరు: విద్యార్థులు కష్టపడి చదివి ,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తిరుపతి పార్లమెంట్ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి పార్లమెంట్ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి ఫలితాలను అందించాలని సరస్వతీ పూజ జరిపి పిల్లలను ఆశీర్వదించడం ఆశీర్వదించారు.అనంతరం విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు.అలాగే పాఠశాలకు క్రీడా సామాగ్రి అందించిన మాజీ నావీ భాస్కరరెడ్డి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి జూనియర్ కలశాల ఏర్పాటు కు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం మములా జాన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కమనీయం కోదండ రాముని కళ్యాణం

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం బోగోలు మేజరు పంచాయితీ అక్కరాజు వారి కండ్రికలో బచ్చు అమర చారిటబుల్ ట్రస్ట్ వారిచే నూతనంగా నిర్మించబడిన శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత కోదండ రామస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం సీతారా ముల కళ్యాణం కమనీయంగా నిర్వహించడం జరిగింది. ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు నూతన యంత్ర విగ్రహ ధ్వజస్తంభ శిఖర ప్రతిష్టాపన కార్యక్రమాలు వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన స్వామివారి కళ్యాణం కార్యక్రమంలో అమరా చారిటబుల్ ట్రస్ట్ అధినేతలు బచ్చు కృష్ణ కుమార్ సంధ్య దంపతులు కావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, నెల్లూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బీద రవిచంద్ర సతీమణి బీద జ్యోతి, కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి ముఖ్య కార్య నిర్వహణ అధికారి అరవ రాధాకృష్ణ విశ్రాంత ఇంజనీర్ గోపికృష్ణ స్థానిక ప్రజా ప్రతినిధులు చుట్టుపక్కల గ్రామాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర -కావలి: జాతీయ సైన్ దినోత్సవం సందర్భంగా కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఫిబ్రవరి 20 నుండి 28 వరకు జరిగే సైన్స్ వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు శుక్రవారం కావలి టౌన్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం వద్ద వ్యాస రచన పోటీ జరిగింది. అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మూఢవిశ్వాసాలను తొలగించి శాస్త్రీయ దృక్పథాన్ని పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించుకొనే క్రమంలో జన విజ్ఞాన వేదిక పయనం సాగిస్తుందన్నారు. 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న రోజును "జాతీయ సైన్స్ దినోత్సవము" గా దేశవ్యాప్తంగా జరుపుకుంటారని, రేపటి పౌరులైన నేటి బాలల్లో శాస్త్రీయతను పెంచే విధంగా వివిధ అంశాలను ఎంపిక చేసి, వివిధ పోటీలను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈరోజు శుక్రవారం వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగిందన్నారు. జూనియర్స్ విభాగంలో 6,7 తరగతుల విద్యార్థులు, సీనియర్స్ విభాగంలో 8, 9, 10, తరగతుల విద్యార్థులు పాల్గొన్నారని, గ్రూపుకి ముగ్గురు విద్యార్థులు చొప్పున 40 గ్రూపులు 20 పాఠశాల నుండి పాల్గొనగా, మొత్తంగా 120 మంది విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొనడంజరిగిందన్నారు. జూనియర్స్ విభాగానికి "శాస్త్రీయ దృక్పథం సమాజ అభివృద్ధికి ఎలా దోహదం చేస్తుంది" అనే అంశంపై, సీనియర్స్ విభాగానికి "విద్యా--వైద్య వ్యవస్థలను నిర్వహించడం ప్రభుత్వ బాధ్యత" అనే అంశాలపై పోటీ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరినాథ్, కోశాధికారి టి. సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు కందికట్టు. నారాయణ, సి కల్లయ్య, కార్యదర్శి సి.హెచ్. శారద, ఆప్టోమెట్రిస్ట్ ధరణి, కార్యవర్గ సభ్యులు ఎస్. కె. జమీర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాలో పంట పండించేందుకు చర్యలు

రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు - రైతులకు కల్పతరువులా పొట్టేళ్ల కాలువ చెక్ డ్యాం: ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గ రైతులు పండించే పంటకు ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మనుబోలు మండలం కొండూరు సత్రం పవర్ గ్రీడ్ సమీపంలో పరిశీలనకు ఇచేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎండిపోతున్న 400 ఎకరాలకు 10 లక్షల వ్యయంతో పైపులు ద్వారా పంపింగ్ చేసి పోలాలు ఎండిపోకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు.కాగితాలపూరు, కొండూరు పరిధిలో 400కి పైగా ఎకరాల పంటకు నీటికొరత ఏర్పడిందని, పొట్టేళ్లకాలువపై గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన చెక్ డ్యాం ఇప్పుడు చాలా ఉపయో గపడుతోందన్నారు.పైపు లైను ద్వారా పంటలకు నీరు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. సుమారు రూ.25 లక్షల అంచనాతో ఒక 10 హెచ్.పీ, ఒక 7.5 హెచ్.పీ మోటార్లతో నీటిని పంప్ చేసి పైపులైను ద్వారా చెరువుకు పంపేలా పనులు జరుగు తున్నాయిన్నారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన చెక్ డ్యాంలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని రైతులు ఆనందంగా చెబుతున్నారు. పొట్టేళ్లకాలువపై నిర్మించిన చెక్ డ్యాం పలు గ్రామాల్లో 2 వేల ఎకరాల వరిసాగుతో పాటు ఆక్వా రైతులకూ వరంగా మారిందన్నారు. రైతులు, రైతు ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. వైసీపీ హయాంలో పనులు చేయకుండా కాలువలను అస్తవ్యస్తంగా మార్చారన్నారు. ఇప్పుడు ప్రతి పనిని పారదర్శకంగా నిర్వహించి రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. ఇటీవల తుఫాన్ల కారణంగా వరి నార్లు, నారుమడులు దెబ్బతింటే అప్పటికప్పుడు మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. నష్టపోయిన రైతులకు విత్తనాలను 80 శాతం సబ్సిడీపై అందించారు. రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. రైతులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, వద్దినేని మస్తాన్ నాయుడు, కాగితాల పూరు నీటి సంఘం అధ్యక్షులు వెడిచర్ల వెంకటరమణారెడ్డి, పచ్చిపాలరామిరెడ్డి, మన్నెమాల భాస్కర్ రెడ్డి, నందగోపాల్ రెడ్డి, తిక్కవరపు శ్రీధర్ రెడ్డి, విందోటి భాస్కర్ రెడ్డి,నూనె లక్ష్మయ్య, ఉడతా విజయ్ యాదవ్ చిట్టి బాబు, పద్మనాభరెడ్డి, అధికారులు తాహసిల్దార్ రమాదేవి ఎంపీడీవో జలజాక్షి, ఏఈలు: డిఇ అనిల్, శరత్ బాబు, అనిల్ కుమార్ ,విజయ భాస్కర్, నాయక్ ,ఇరిగేషన్ వెంకటేశ్వర్లు, వెంకటకృష్ణ , వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య, అన్ని శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాతృబాషా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని బాషా అభిమానుల అభిప్రాయాలు ఇలావున్నాయి.

పరాయి బాషలు బతుకుతెరువును ఇవ్వవచ్చు.అంతేకానీ సంపూర్ణభావవ్యక్తీకరణకు తోడ్పడలేవు. పరాయిభాషలు మహా అయితే కొద్దిమందికి బతుకు తెరువు నిస్తాయి.అందరికీ ఎట్టిపరిస్థితుల్లోనూ ఇవ్వలేవు.ఈ పరిస్థితి ఎల్లకాలం వుంటుందని చెప్పలేం.కానీ మాతృభాష వేల ఏళ్ళకిందటిది.ఎప్పటికీ నిలిచివుండేది. బతుకుతెరువుకోసం ఎన్ని భాషలైనా నేర్వవచ్చు.కానీ మాతృభాషను నిర్లక్ష్యం చేయవద్దు.భాష లేనిదే సాహిత్యంలేదు.సాహిత్యంలేనిదే జాతికి భవిష్యత్ వుండదు.గుర్తింపూ వుండదు.జాతి బతికుండాలంటే మాతృభాషను కాపాడుకోవాల్సిందే. వేరేమార్గంలేదు.

డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ అరసం నెల్లూరు జిల్లా అధ్యక్షులు

ప్రపంచ వ్యాప్తంగా 8కోట్ల మంది మాట్లాడే అత్యంత ప్రాచీన భాష తెలుగు. మాతృ భాష గా కలిగిన తెలుగు వారు దేశ భాష లందు తెలుగు లెస్స అని ఎంతో గర్వం గా చెప్పుకుంటున్నాము. మాతృ భాషా దినోత్సవం లో భాగంగా పాఠశాలల లో, సాహిత్య సంస్థల్లో వ్యాస రచనలు, కవితల పోటీలు, కథ రచన,సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అంతర్జాలం లో కూడా తెలుగు వినయోగం అధికం అవుతోంది విశ్వ వ్యాప్తంగా గుర్తింపుని కూడా సంపాదించుకుంది అయినా మనం అందరం తెలుగు ని మరింత గా జాగృతి చేయడం, ప్రచారం చేయడం లో భాగస్వామ్యం వహించాలి. తెలుగు భాషా సౌందర్యాన్ని అందులోని నుడికారాలు, శబ్ద పల్లాలు, సామెతలు, జాతీయాలు, పొడుపు కథలు, పద్యం మనకు మాత్రమే సొంతమనే విషయాన్ని గ్రహించేలా చేయగలిగితే భాష మీద ప్రేమ పెరుగుతుంది.

పెరుగు సుజనా రామం తెలుగు భాషా ఉపాధ్యాయిని పొదలకూరు

ప్రపంచవ్యాప్తంగా 40% మంది విద్యార్థులకు తమకు బాగా అర్థమయ్యే మాతృ భాషలో విద్య అందడం లేదు. ముఖ్యంగా ఆదివాసీ, వలస, మైనారిటీ యువత ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే, విద్యా విధానాల్లోమాతృ భాష హై స్కూల్ వరకు తప్పనిసరిగా,కాలేజ్ లో కావాలంటే బహుభాషా విద్యను ప్రధానంగా చేర్చాలి. ఇది అందరికీ సమాన అవకాశాలు, చేర్పు సమర్థమైన విద్య అందించడానికి సహాయపడుతుంది.ప్రపంచవ్యాప్తంగా చేపట్టే కార్యక్రమాలు యువత, ఉపాధ్యాయులు, విధాన నిర్ణేతల మధ్య చర్చలకు అవకాశం కల్పిస్తున్నాయి. మంచి అనుభవాలను పంచుకోవడం, కార్యాచరణ చర్యలను ముందుకు తీసుకురావడం ద్వారా పాఠశాలల్లో సమాజాల్లో భాషా వైవిధ్యాన్ని బలపరుస్తున్నాయి.

డాక్టర్ పెరుగు రామకృష్ణ అరసం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు

మన ఉనికి ని, మన సంస్కృతిని, మన వారసత్వా న్ని మరియు మన అంతరంగాన్ని ప్రతిబింబించేదే మన మాతృభాష. దానిని గౌరవించడం , కాపాడుకోవడశీ మనందరి భాధ్యత. "మన అస్తిత్వానికి పునాది మన మాతృభాష." వైవిధ్యాన్ని గౌరవి ద్దాం.మన పునాదులు బీటలు వారకుండా కాపాడుకుందాం. "అందరికీ అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ శుభాకాంక్షలు

డాక్టర్ వై శైలజ హిందీ ఉపాధ్యాయిని ఇందుకూరుపేట

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం మన అస్తిత్వాన్ని, భాషా సంస్కృతులను కాపాడుకోవాలని గుర్తుచేసే ఒక గొప్ప సందర్భం. మాతృభాష పట్ల మమకారం కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, ప్రతి విద్యార్థి యొక్క విద్యా పునాదిలో భాగం కావాలి. పాలకులు, విద్యావేత్తలు మాతృభాషను పరిరక్షించేలా ప్రస్తుత విద్యా విధానంలో తగిన మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం విడుదలైన ఆ్రా జుఎజజు-2026 నోటిఫికేషన్‌లో మెథడాలజీ సబ్జెక్టుల ఎంపికలో తెలుగు భాషకు తగిన ప్రాధాన్యత లేకపోవడం విచారకరం. ఈ విషయాన్ని గుర్తించి అధికారులు వెంటనే స్పందించి, ఎడ్ సెట్ లో తెలుగు మెథడాలజీని ఒక ఐచ్ఛిక అంశంగా చేర్చి తెలుగు అభ్యర్థులకు న్యాయం చేయాలి.మాతృభాషలో విద్యాబోధన, ఉపాధి అవకాశాలు పెరిగినప్పుడే మన భాషను మనం నిజంగా కాపాడుకోగలమని ఈ మాతృభాషా దినోత్సవం సాక్షిగా ప్రతిజ్ఞ చేద్దాం..!

డాక్టర్ కె కరుణశ్రీ ప్రధాన కార్యదర్శి అరసం నెల్లూరు జిల్లా.

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషను పూర్తిగా విస్మరిస్తున్నారు అనే విషయాన్ని వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన పాలకులే విస్మరిస్తున్నారని అధికార భాషలో ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించవలసి ఉండగా ఈరోజు ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లిన ఏ ప్రభుత్వ అధికారిని కలిసిన వారు ఆంగ్ల భాషకు ఇస్తున్నటువంటి ప్రాధాన్యత తెలుగు భాషకు ఇవ్వడం లేదని ఇది సామాన్య ప్రజల లో ఉన్నటువంటి అభిప్రాయం ఈరోజు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా నెల్లూరు జిల్లాలోని పలువురు తమ అభిప్రాయాలను తెలియజేస్తూన్నారు

విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర -కావలి: విద్యార్థులకు విద్దే ఉజ్వల భవిష్యత్తు అని ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వై శాంతకుమారి పేర్కొన్నారు.శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం వెంగళరావు నగర్ లో గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంగా చదివి పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.మరొక ముఖ్య అతిథి లోక్ అధాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వం వారు ఈ సంవత్సరం ఏర్పాటు చేసిన వందరోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి నిమిషం విలువైన సమయంగా భావించి నిర్దేశిత సిలబస్ను బాగా చదివి ఆకలింపు చేసుకుని పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం మార్కులు సాధించి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ నరేంద్ర శ్యామ్ సుధాకర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మన పేదరిక నిర్మూలనకు విద్య ఒక్కటే వజ్రాయుధమని హితవు పలికారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిరంతరం 100 రోజుల ప్రణాళికలను పూర్తి చేసి విద్యార్థులు పరీక్షలు చక్కగా రాయాలని, ఉత్తీర్ణులు కావాలని భగవంతుని ప్రార్థించారు.ఈ సమావేశానికి నెల్లూరు జిల్లా గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వై.మేరీ ప్రీయతా,కావలి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ జి.సుజాత,అదేవిధంగా కరేడు గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ బాబు, సామాజికవేత్త డాక్టర్ సుబ్బారావు పీహెచ్సీ సీవో ప్రసాద్.కావలి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలురు)వైస్ ప్రిన్సిపాల్ తుళ్ళూరు రవి, ఎస్ఎంసి చైర్మన్ మీనాక్షి దేవి ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నేత్రదానం

విశాలాంధ్ర -కావలి: ఎపియస్ ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకుడిగా 3 దశాబ్దాల పాటు పనిచేసి, ప్రస్తుతం విశ్రాంత ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం, కృషి చేస్తున్న ప్రముఖ కార్మిక నేత గురిజాల కృష్ణారావు (72) శుక్రవారం ఉదయం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. ఆయన కుమార్తెలు యం రాణి సంయుక్త, ఏ మాధురి, రెడ్ క్రాస్ జీవిత సభ్యుడు వేమిరెడ్డి శరత్ కుమార్ రెడ్డిని సంప్రదించి, నేత్రదానంకు అంగీకారం తెలిపారు. రెడ్ క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి నేత్రదానంకు ఏర్పాట్లు చేశారు. నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి కార్నియా రికవరీ స్పెషలిస్ట్ గద్దె సునీల్ కుమార్ కార్నియాలను సేకరించారు. నేత్రదాత కుటుంబ సభ్యులకు కలికి శ్రీహరిరెడ్డి ప్రశాంసాపత్రాన్ని అందజేశారు.

ఉత్సవాలకు సహకరించిన

అందరికీ ధన్యవాదాలు



విశాలాంధ్ర-ముత్తుకూరు: ఈనెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు కృష్ణపట్నం శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర ఆలయ ఉత్సవాలకు సంబంధించి సహకరించిన ప్రతి ఒక్కరికి తన వంతు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని కృష్ణపట్నం ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు తెలిపారు.ఈ ఉత్సవాలను సజీవంగా జరిపించాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధికారులతో పోలీసు రెవెన్యూ ఆరోగ్య ఫైర్ శాఖలతో సమన్వయం చేసి సమావేశ నిర్వహించాక ఈ ఉత్సవాలు సజావుగా జరిగాయన్నారు. ఈ ఏడాది ప్రత్యేకించి బ్రహ్మోత్సవాలలో ఎదుర్కోలు నృత్యం, నెమలి నాట్యాలతో ప్రత్యేక స్వామి వారి అలంకరణ ఊరేగింపు ప్రత్యేకత గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదానీకు కృష్ణపట్నం పోర్ట్ యాజమాన్యం తమ వంతు సహాయ సహకారాలు సహకారం అన్ని ఇచ్చినందువల్ల ఉత్సవాలు మరింత ఘనంగా జరిగాయి అన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వామివారి ఉత్సవం, కళ్యాణం, అమ్మ అభిషేకం వంటి సజావుగా జరిగాయి అన్నారు. అలాగే స్థానిక టిడిపి నేతలు, కార్యకర్తలు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గిరి కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు వాలంటీర్లు పూర్తిగా తమ వంతు సహాయ సహకారాలు అందించడం వల్ల ఉత్సవాలను దిగ్విజయంగా చేయడం జరిగిందని ఈ ఉత్సవాల సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు.

నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర- కలువాయి : మండల కేంద్రమైన కలువాయి లోని సోమశిల ప్రాజెక్టు సబ్ డివిజన్ అధికారి నూతన భవన నిర్మాణానికి నేడు కలువాయి చెరువు నీటి సంఘం అధ్యక్షుడు చల్లా విజయ్ భాస్కర్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా భవనం శిథిలావస్థలో ఉండడంతో కార్యాలయ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిని స్థానిక శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు ఈఈ మహేష్ దృష్టికి తీసుకొని వెళ్లగా వారు వెంటనే నూతన భవనం నిర్మాణానికి 15 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..దీనికి సహకరించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మరియు ఇరిగేషన్ అధికారులకు మరియు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండలధ్యక్షులు చల్లా రఘు రామిరెడ్డి, డిఈ మస్తానయ్య, మరియు టిడిపి నాయకులు, గడ్డం కిషోర్ రెడ్డి, నూటేటి నరసింహులు, స్థానికులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : కృష్ణపట్నం గ్రామ పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌లో 210 మందికి పరీక్షలు నిర్వహించి, వైద్యులు సూచించిన ప్రకారం ఉచితంగా మందులు అందించారు. కృష్ణపట్నం గ్రామ పంచాయ తీలో అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ మరియు అదానీ ఫౌండేషన్ కమ్యూనిటీ కుటుంబాల కోసం పోర్టు సామాజిక బాధ్యత లో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది నెల్లూరులోని అపోలో హాస్పిటల్స్ నుండి స్పెసిలిస్ట్ వైద్యులు డాక్టర్ శిరీష, గైనకాలజిస్ట్ మరియు డాక్టర్ భరత్ వ్యాస్, పిల్లల వైద్యుడు మరియు అదానీ ఫౌండేషన్ డాక్టర్ సిహెచ్. సుహర్షన్ రెడ్డి ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా రోగులను పరీక్షించారు.ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు గ్రామస్తులు అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు స్వచ్ఛ రథం ప్రారంభం:ఎంపీడీవో



విశాలాంధ్ర -కలువాయి : మండల కేంద్రమైన కలువాయి మండల ప్రజా పరిషత్ కార్యా లయం నందు శనివారం మధ్యా హ్నం మూడు గంటలకు స్వచ్ఛ రథం ప్రారంభిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి ఎ.శైలజ తెలిపారు.

కంప్యూటర్ బహుకరణ



విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ క్షేత్రములో వెలసి యున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం నిత్య అన్నదానం టికెట్ కౌంటర్ నిర్వహణ కొరకు దాతలుకంప్యూటర్ బహుకరించారు. అన్నదానం సేవలకు సంబంధించిన టిక్కెట్ల జారీ, దాతల నమోదు,రశీదుల జారీ వేగవంతంగా నిర్వహించుటకు అమ్మవారిపై భక్తి తో ఎన్ డి సి సి బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సూరపనేని శ్రీనివాస రావు అడ్వాన్స్డ్ ఫీచర్స్ కలిగిన కంప్యూటర్ ను దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు జనరల్ మేనేజర్ వై. సరిత,పొదలకూరు బ్రాంచ్ సహాయ జనరల్ మేనేజర్ శనగవరపు శ్రీనివాస భగవాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలు గోత్రనామములతో శ్రీ మల్లికార్జున స్వామి శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదములు అందజేశారు.

Indian Bank ఇండియన్ బ్యాంక్

నెల్లూరు శాఖ
గాంధీ విగ్రహం దగ్గర,
ట్రంక్ రోడ్డు, నెల్లూరు.

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన (అపెండిక్స్-IV-A (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, నెల్లూరు శాఖ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనార్థకంగా స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది. 25-03-2026 న అమ్మలను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. తేది 19-02-2026 నాటికి చెల్లించాల్సిన మొత్తం బకాయి రూ.25,69,45,451.00 (అక్షరాల ఇరవై ఐదు కోట్ల అరవై తొమ్మిది లక్షల నలభై ఐదు వేల నాలుగు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) తేది. 20-02-2026 నుండి మరిన్ని వడ్డీ, ఖర్చు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా.

ఋణగ్రహీత: 1. మెస్సర్స్ సాయి లక్ష్మి వెంకటేశ్వర రా & బాయిల్డ్ రైస్ మిల్ (ఋణగ్రహీత) ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక ప్రొప్రయిటర్ లేటు శ్రీమతి సోమవరపు కామేశ్వరమ్మ, సర్వే నెం.1009/2, జగదేవిపేట గ్రామం, ఇందుకూరిపేట మండలం, నెల్లూరు.
2. శ్రీమతి సోమవరపు కామేశ్వరమ్మ (లేటు), భర్త: శ్రీ సోమవరపు నరహరిరెడ్డి కి తెలిసిన చట్టపరమైన వారసులచే ప్రాతినిధ్యం వహిస్తున్న వారు శ్రీ సోమవరపు నరహరిరెడ్డి మరియు శ్రీ సోమవరపు సుధీర్ రెడ్డి, ఫ్లాట్ నెం. 101, బాలాజీ టవర్స్, మినీ బైపాస్ రోడ్డు, వరమహాలక్ష్మి సిల్క్స్ వెనుక, మాగుంట లేఅవుట్, నెల్లూరు - 524003.
3. శ్రీ సోమవరపు నరహరిరెడ్డి, తండ్రి: రామిరెడ్డి, ఫ్లాట్ నెం. 101, బాలాజీ టవర్స్, మినీ బైపాస్ రోడ్డు, వరమహాలక్ష్మి సిల్క్స్ వెనుక, మాగుంట లేఅవుట్, నెల్లూరు - 524003.
4. శ్రీ సోమవరపు సుధీర్‌రెడ్డి, తండ్రి: నరహరి రెడ్డి, ఫ్లాట్ నెం. 101, బాలాజీ టవర్స్, మినీ బైపాస్ రోడ్డు, వరమహాలక్ష్మి సిల్క్స్ వెనుక, మాగుంట లేఅవుట్, నెల్లూరు - 524003.
5. శ్రీ సోమవరపు కళ్యాణి, భర్త సోమవరపు సుధీర్ రెడ్డి, ఫ్లాట్ నెం. 101, బాలాజీ టవర్స్, మినీ బైపాస్ రోడ్డు, వరమహాలక్ష్మి సిల్క్స్ వెనుక, మాగుంట లేఅవుట్, నెల్లూరు - 524003.

స్థిరాస్తి వివరములు: గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట మండలం, లేబూరు బిట్ -2, జగదేవిపేట గ్రామం వద్ద ఉన్న రైస్ మిల్ భూమి మరియు భవనం, సర్వే నెం. 1008/1బి1లోని పట్టా నెం. 133 లో ఎ.1.69 సెంట్లు, సర్వే నెం. 1009/2 లో పట్టా నెం. 165లో గల ఎ.1.11 సెంట్లు మరియు సర్వే నెం.1010/2 లోని పట్టా నెం.357 లో గల ఎ.0.27 సెంట్లు, మొత్తం ఆస్తి ఎ.3.07 సెంట్లు సోమవరపు కామేశ్వరమ్మకు చెందినది.
హద్దులు: తూర్పు: సూదలగుంట నాగార్జునరావు గారి భూమి, దక్షిణం: కొంత భాగం దాసరి శ్రీహరి ప్రసాద్ గారి భూమి మరియు కొంత భాగం శివయ్య గారి భూమి, పడమర: బొల్లినేని ఆనంద్ గారి భూమి, ఉత్తరం: నెల్లూరు మైపాడు ఆర్&బీ రోడ్డు.

రిజర్వు ధర: రూ.2,64,00,000/-, ధరావతు: రూ.26,40,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000.00/-, ఆస్తి ఐడి నెం. IDIB6058611329
బ్యాంకుకు తెలిసిన ఆస్తులపై ఏవైనా ఋణభారాలు: లేవు

ఇ-వేలం తేది మరియు సమయం : 25-03-2026, ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 02.00 గం॥ల వరకు

బిడ్డర్లు ఆన్ లైన్ బిడ్ లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance Pvt. Ltd వారి వెబ్ సైట్ https://baanknet.com ను సందర్శించగలరు. సాంకేతిక సహాయం కోసం ఫోన్ నెంబర్ : 82912 20220 కు కాల్ చెయ్యగలరు. రిజిస్ట్రేషన్ స్టేటస్ కొరకు మరియు EMD స్టేటస్ కొరకు support.BAANKNET@psballiance.com కు E-Mail చెయ్యగలరు.
గమనిక : ఈ నోటీసు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న ఇతర ఏవైనా పరిహారాలకు ఎలాంటి భంగం కలిగించకుండా మరియు DRT/RO యొక్క DRT/ DRAT హైకోర్టు ముందు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న విచారణలను కొనసాగించే హక్కుకు భంగం కలిగించకుండా, విశాఖపట్నం DRT ముందు SA 235/2018 కేసులో పొందిన/పొందబోయే ఉత్తర్వు/డిక్రీని అమలు చేయడానికి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న హక్కులకు ఎలాంటి భంగం కలిగించకుండా జారీచేయబడింది. ఆస్తి వివరాలు మరియు ప్రాపర్టీ ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి మరియు ఈ పోర్టల్ కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెంబరు-82912 20220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్ సైట్ లో ఆస్తి కోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ప్రాపర్టీ ID నెంబర్ ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించబడింది. ఆస్తి తనిఖీ కొరకు 99591 33534 ను సంప్రదించండి

తేది: 19.02.2026, ప్రదేశం : నెల్లూరు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, నెల్లూరు శాఖ